అది ఏజెన్సీ ప్రాంతం —చుట్టూ ఎటుచూసినా దట్టమైన అడవి. దానికి ఏడెనిమిది కిలో మీటర్ల ఇవతల పలచబడిన అడవి. ఒక్కడక్కగా గిరిజనులకు పట్టాలిచ్చిన భూములు, వాటిని అనుకుని కామందుల పంట పొలాలు, వాటి మధ్య అక్కడక్కడా వెలిసిన గెస్ట్ హౌస్‌లు, ఎటు చూసినా ఆకాశాన్ని చుంబిస్తున్న కొండలు, పర్వతాలు, గుట్టలు. నాగరికులు అక్కడికి తరచూ వస్తూనే వుంటారని తెలియజేసే దాఖలాలు రోడ్లు, సమీపంలో మండల కేంద్రం వగైరాలు. పట్టణంలో తన భర్త ఉద్యోగం చేస్తుండగానే ప్రశాంతమైన వన భూముల్లో విశ్రాంతి జీవితం గడపాలని రమామణి చిరకాల వాంఛ. అందుకే సారవంతమైన పది హేను ఎకరాల భూమి భార్య కోరిక మీద కొని ముందుగా మామిడి చెట్లు పెంచాడు రఘుపతి.



# జాతి లక్షణం

## డా. మంతెన సూర్యనారాయణరాజు

ఆ తోట మధ్యలో ఆవిరి గడ్డితో నేసిన గెస్ట్ హౌస్ తయారు చేసుకున్నాడు... గెస్ట్ హౌస్ చుట్టూ పలు రకాల ఫల వృక్షాలెన్నో తోటమాలిని పెట్టి పెంచేలా చేశాడు.... వాడికి తోడుగా 'డాబర్ మెన్' జాతికి చెందిన కుక్కను అప్పజెప్పాడు... పూల మొక్కలైతే లెక్కకు మించినవి ఉన్నాయి.

పెద్ద కొడుకు ఉద్యోగ రీత్యా ఇంజనీరుగా అమెరికాలో పని చేస్తున్నాడు... అతని భార్య కూడా ఎం. సి. ఏ. పాస్ అయి తనూ ఆ దేశంలోనే పని చేస్తోంది. వాళ్ళకి రెండేళ్ళ పాప. రెండో కొడుకు నైనిటాల్‌లో పని చేస్తున్నాడు. అతనికి ఈ మధ్యే పెళ్ళయింది. పోతే కూతురు మగ పిల్లలిద్దరికంటే పెద్దది. పెళ్ళై హౌస్ వైఫ్‌గా ఢిల్లీలో ఉంటోంది. భర్తకి ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగం. 1995 లో రిటైర్ అయ్యాడు రఘుపతి. అతనికి దగ్గరున్న పట్టణంలో రెండస్థుల బిల్డింగ్ తాతల నాటిది సంక్రమించింది. అది అద్దెకిచ్చి రెస్ట్ హౌస్‌కి స్లాబ్ పోయించి. సిమెంటు వగైరాలు చేయించి సింపుల్‌గా పక్కా ఇల్లుగా మార్చేసుకున్నాడు. భార్యా భర్త లిద్దరూ నాగరిక ప్రపంచానికి దూరంగా వానప్రస్థ జీవితం గడుపుతున్నారు. ఏటా సీజన్‌లో మామిడి పళ్ళను చెట్లు కాపు మీదుండగానే అమ్మేస్తాడు రఘుపతి. తోటలో అంతర్ పంటలుగా కొబ్బరి, అరటి తోటలతో బాటు మొక్కజొన్న, జొన్న, రాగులు, గోధుమలు కూడా పండిస్తాడు. నెల నెల ఫస్టు తారీఖున పెన్షన్ డబ్బు కోసం పట్నంలో ట్రెజరీ ఆఫీస్‌కి బ్యాంకులో తన టాటా సుమో వేసుకుని వెళుతుంటాడు. డ్రైవర్ ఎవరూ లేరు. తనే డ్రైవ్ చేసుకుని పోతుంటాడు. అప్పుడే తమకి నెలకి సరిపడా సరుకులు తెస్తూ ఉంటాడు. ఈ మధ్యే కుక్క జబ్బు చేసి చనిపోయింది. తోటను కాపాడే గోవిందు కూడా వయస్సు మీదపడి, దృష్టి తగ్గి తన వాళ్ళ దగ్గరికి వెళ్ళిపోయాడు. ఇప్పుడు ఎవరు పనిచేసినా రోజు కూలికి రావడం, కూలీ డబ్బులు ఎప్పటికప్పుడు పట్టుకుపోవడం జరుగుతోంది.

రఘుపతి భార్య రమామణికి అడివన్నా, వన్య మృగాలన్నా, పక్షుల కిలకిలారావాలన్నా అంతు లేని ప్రేమ. ప్రకృతిని చూసి ఆమె పరవశించిపోతుంది. జంతువుల అరుపులను కూడా ఓపికగా చెవొగ్గి విని ఆనందిస్తుంది. పేరుకు అది

అడవి తల్లికి దగ్గరగా ఉన్న ఇల్లు. కానీ వారి ఇంటికి అన్ని ఆధునిక వసతులూ ఆ దంపతులు సమకూర్చుకున్నారు. వేసవి కాలం ఒక రోజు ఆమె వాకిట్లో జొన్న కంకులు చాప మీద ఆరబెట్టింది. ఇంటి ముందు ఫెన్సింగ్ వున్న గేటు తెరిచే వుంది. రఘుపతి టి. వి. చూస్తున్నాడు. నీరెండ పొద్దు. చల్లని గాలి వీస్తోంది. ఎక్కణ్ణుంచి వచ్చాయో హఠాత్తుగా ఒక ఎలుగుబంటి జంట. వాటి రెండు పిల్లలులోని కొచ్చేశాయి. కంకుల్ని తిందామని వాటి కోరిక. రఘుపతి వాటిని చూడగానే గోడ మీద రెడీగావున్న గన్ తియ్యబోయాడు. రమామణి వద్దనున్నట్లు అతనిని చెయ్యిపట్టి ఆపింది. ఆ ఎలుగుబంటి దంపతుల్ని, వాటి పిల్లల్ని ఎంతో ఆనందంగా మురిసిపోతూ చూసింది. మగ ఎలుగు రమామణిని చూసింది. దాని చూపుల్లో క్రౌర్యందాగి ఉంది.

తిన్నన్ని కంకులు తిన్నాక కొద్దిగా పొద్దు వాలిపోతుండగా ఆ ఎలుగు బంటి జంట పిల్లలతో పాటు వెళ్ళిపోయాయి. రమామణికి ఆ రెండో ఆడ ఎలుగు బంటి పిల్ల చూడ్డానికి ముద్దులు మూటకడుతూ కనిపించింది. భర్తతో ఆ చిన్న పిల్ల రోజూ ఇక్కడికొస్తే ఎంత బాగుండునోనండి అంది. రఘుపతి అవిమనం మాలిమిచేసి ఆడించుకోవడానికి కుక్కపిల్లనుకున్నావా? లేక కుందేలు పిల్లనుకున్నావా? ఎలుగుబంటి పిల్ల. క్రూర జంతువులతో, విష సర్పాలతో స్నేహం ప్రాణాంతకమే పిచ్చిదానా అనిఆమెను కూకలేశాడు. మీరెన్ని చెప్పండి. ఆ చిన్న పిల్ల ఎంత ముద్దొస్తుందోనండి. ఇంకా అది గునగునా నడుస్తూ నా కళ్ళలో కాపురం ఉండిపోయిందంటే నమ్మండీ అంది. ఈ పిచ్చిది ఇంతే అనుకుని రఘుపతి పైపు వెలిగించి పొగ గుప్పుగుప్పున వదలసాగాడు.

* * * *

కొన్నాళ్ళపాటు రోజూ తల్లి ఎలుగు, పిల్ల ఎలుగుబంట్లూ అక్కడికి వస్తూండేవి. ఏం తినేసినా రమామణి భర్తని ఏమీ చెయ్యనిచ్చేది కాదు. ఎంత సేపూ ఆ చిన్న పిల్లనే ముచ్చటపడుతూ చూస్తూ గడిపేది. రానురాను తల్లి ఎలుగు కూడా రావడం మానేసింది. పిల్లలు దినదిన ప్రవర్థమానంగా పెరుగుతున్నాయి. మొత్తానికి ఎలుగు పిల్లల్లో ఆడదైన చిన్న పిల్ల రఘుపతి ఇంటిని మాత్రం వదలకుండా రోజూ వస్తూ ఉండేది. అది రమామణికి ముట్టుకునేటంత, నెత్తి మీద జెల్లకాయకొట్టేటంత దగ్గరైపోయింది. వాకిట్లోఅరిటి పళ్ళ గెల పడింది కనిపిస్తే చిత్తం వచ్చినట్లు దాన్ని తినేసేది. మొక్కజొన్న కండెల్ని విరుచుకునికొరికేసేది. తేనె పట్టును చూస్తే చుక్క లేకుండా పీల్చేసేది. యజమాని ఎన్నోసార్లు దాని భరతం పట్టాలని, భయపెట్టిరానివ్వకుండా చెయ్యాలని బ్రహ్మ ప్రయత్నం చేశాడు. భర్త ప్రయత్నాలనన్నింటినీ ఆ ఎలుగు మీద ప్రేమతో రమామణి ఆపుజేయించేది. ఎలుగును

"ఏమండీ! ప్రక్కింటి రోజా మొగుడు నేను స్నానం చేస్తుంటే మేడమీద నుండి తొంగి చూస్తున్నాడండీ" అన్నది భర్తతో. "వాడుగుడ్డివాడే" అన్నాడు భార్యతో.

"నిజంగానా! మీకెట్లా తెలుసండి" అని అడిగింది భార్య.

"నేను వాళ్ళ ఇంటికి వెళ్ళి వస్తున్నా చూడలేకపోయాడు" అని నాలుక కరచుకున్నాడు భర్త.

ఎం.ఎల్. మూర్తి
పి.ఏ.పల్లి



చూసి ఒకటి రెండుసార్లు రెండు పండుకోతులు, కొండముచ్చులూ ఆ ఇంటి ఆవరణలోనికి అడుగుపెట్టి తోటను పాడుచెయ్యబోయాయి. రఘుపతి వెంటనే గన్‌తీసి గాలిలోనికి కాల్పులు జరిపితే అవి ఎక్కడి వక్కడకు భయంతో పరారైపోయాయి. మళ్ళీ తిరిగి ఆ ఇంటి ఛాయలకు అవి వస్తే వట్టు.

అమెరికా నుంచి పెద్ద కోడలు, కొడుకు, మనవరాలు రఘుపతిని చూద్దామని ఇండియాకొచ్చారు. రమామణిమనవరాలు కూడా పెద్దదయ్యింది. ఆ అటవీ ప్రాంతంలో వారు ఆనందంగా వారం రోజులు గడిపారు. కొడుకు, కోడలు, మనవరాలు ఉన్న అన్ని రోజులూ ఆ ఎలుగు ఇంటికి రావడం మానలేదు. ఎవర్నీ ఏమీ చేసేది కాదు. వాళ్ళు కూడా దానిని ఏం చేసేవారు కారు. కోడలు సుభద్ర "అత్తయ్యా ! ఈ బేర్‌ని ఇంట్లోకి రానిస్తున్నారా ! అది డేంజరస్ యానిమల్" అని భయపడుతూ చెప్పింది. రఘుపతి కోడలితో "ఏం చెప్పమంటావమ్మా ! ఇది మీ అత్తయ్యకు రెండో కూతురు. దాని మీద ఈగ వాలితే ఇది అన్నం ముట్టదు. ఆ ఎలుగుకీ, ఈ ఎలనాగకీ దోస్తీ! కానియ్!" అన్నాడు. కొడుకు తల్లి ప్రేమ గురించి తెలిసిన వాడు కాబట్టి ఎటువంటి కామెంటూ చెయ్యలేదు. సుభద్ర తన కూతురు చిట్టీ స్వీటీకిదానిని కిటికీలోంచి చూపిస్తూ "స్వీటీ! అది వైట్ బేర్ కాదు. బాక్ బేర్! మనం అమెరికాలో చూసిందివైట్ బేర్స్‌ని. ఇవి కంట్రీ బేర్స్" అంది. స్వీటీ కాడూ అపోతరించిన ఎలుగును చూసి నాన్నమ్మలా ఎంతగానో మురిసిపోయింది. సుభద్ర స్వీటీని మాత్రం తాము అక్కడఉన్నన్ని రోజులూఎలుగు ఏమైనా చేస్తుందేమోనని బైటికి పోనిచ్చేదికాదు. తొమ్మిదో రోజు పోకూడదని రమామణిచెబితే ఎనిమిదోరోజు ముగ్గురూ హైదరాబాద్ సుభద్ర పుట్టింటి వారిని చూడ్డానికిఅని బయల్దేరి వెళ్ళారు.

ఉన్నట్టుండి ఒక రోజున అలవాటైన ఆడ ఎలుగు బంటి ఒక బాయ్ ఫ్రెండ్ ఎలుగును కూడా తీసుకుని వచ్చింది. దీనికి తగ్గ పర్సనాలిటీయే దానిదీ! రఘుపతి రెండింటినీ మార్చి మార్చి చూస్తూ రమామణితో —"చూశావటోయ్! గంతకు తగ్గబొంతను తెచ్చేసుకుందిమీ ఫ్రెండ్!" అన్నాడు —వృద్ధ దంపతుల్ని కాబోయే ఆ ఎలుగుదంపతులు దర్శించాయి.మగ ఎలుగు గొడ్డు తన ప్రియురాలైన ఎలుగుతో ఏదో తన భాషలో గురగురలాడింది. రెండింటికీ తినడానికి ఏవో వాకిట్లో పోసింది. మిసెస్ రఘుపతి. ఆ ఎలుగు రమామణికి ఎంతో మాలిమై ఉన్న కారణంగా కిటికీ ఊచల్లోంచి మూతి గదిలోకి పెట్టి నా కింకేమన్నా పెట్టవూ అన్నట్టు చూసింది. దాని వెనుకే వచ్చి మగదీ రెండో ప్రక్క ఊచల మధ్య ముట్టిపెట్టింది. నా స్నేహితురాలికి పెట్టేదే నాకూ పెట్టమన్నట్టు. రఘుపతి తమ బెడ్ రూములో ఏదో నవల చదువుకుంటున్నాడు. రమామణి వాటిని చూసిందే కానీ వంట వండటంలో నిమగ్నమై ఉంది.

తనకుమాలిమైన ఆడ ఎలుగు కూతలు పసిగట్టి మళ్ళీ తినడానికి ఏదో తెచ్చి రమామణి దానికి అందేలా చెయ్యి పెట్టింది. అది తల్లి చేతిలో తాయిలంలా దాన్ని చప్పరించేస్తూ ప్రియుడి వైపు చూసింది. మగ ఎలుగు కూడా రమామణి దగ్గరింకేమైనా ఉంటే నాకూ పెట్టమన్నట్లు మూతి మరింతచాపింది. పోన్లే ఒక దానికి పెట్టి రెండో దానికి మానేయడం పంక్తి భేదం అవుతుంది అని ఇంట్లోకి వెళ్ళి తెచ్చి దీనికీ పెట్టింది. రెండూ తిరిగి వెళుతూ వెళుతూ ముందు తినగా మిగిలిన వాటినీ తినేసి కృతజ్ఞతా భావంతో రమామణినే చూస్తూ చక్కా వెళ్ళిపోయాయి. రమామణి వెళ్ళి ఫెన్సింగ్ గేట్ వేసి లోనికొచ్చింది.

* * * *

రమామణికి అత్యంత ప్రీతిపాత్రమైన ఆడ ఎలుగు మళ్ళీ చాలా రోజుల తర్వాత రఘుపతి వాళ్ళ వాకిట్లోకి అలవాటు ప్రకారం వచ్చింది. రమామణి దాన్ని అదో రకంగా చూస్తూ ఇన్నాళ్ళూ ఈ ఇంటికి రాకుండా ఎక్కడికి వెళ్ళిపోయావు. ఏమయ్యింది అన్నట్లు తదేకంగా పరిశీలించింది. కొద్దిసేపటికి ఆమెకు అసలు విషయం బోధపడింది. తన కళ్ళ ముందు గెంతిన పిల్ల, తల్లిదండ్రుల్ని లెక్కచెయ్యకుండా బోలె

డంత అల్లరి చేసిన పిల్ల పెరిగి పెద్దదై జత కట్టి చూడికుంది. కొద్ది మాసాల్లో అది ఈనుతుంది. అప్పుడు దానికి మాతృత్వంలో వుండే మమకారం అర్థమవుతుంది అనుకుంది. అలవాటుగా ఏదో పెట్టబోయి ఆగి చూడికుందికదా! కడుపుతో ఉండబట్టి దీనికి ఏవేవో తినాలని మనుషుల్లాగే అనిపిస్తుండొచ్చు. నేను ఏం చేసి పెట్టగలను. అభిరుచులేవిటో ఎలా తెలుస్తాయి అంటూ తనలో తాను ఎంతో హైరానా పడిపోయింది. భార్య చేష్టల్ని ఫోన్ చేస్తున్నా అన్నం తింటున్నా గమనించే రఘుపతికి ఆమె చేష్టలన్నీ పిచ్చి చేష్టలనిపించేవి. పిండి వంటలు చేసినవేవో ఉంటే చప్పున జ్ఞాపకం వచ్చి అరటి ఆకుకోసి దానిలో వాటిని పెట్టి దగ్గరికెళ్ళి తినమన్నట్లు నిలబడింది రమామణి. అది లొట్టలేసుకుంటూ తినేసింది. దూరంగా కనిపిస్తున్న బోదెలో పారుతున్న నీటిని తృప్తిగా తాగింది.

ఎక్కువ సేపు అక్కడ ఉండలేకపోయింది. తిరిగి వెళ్ళిపోయింది. అలావారం పది రోజులు వరుసగా వచ్చింది. గర్భంలోపసి గుడ్డుల్నిమోస్తున్నందువల్లనేమో ఎప్పుడూ నిదానంగా తినేదల్లా ఇప్పుడు వేగంగా తినడం, అధికంగా తినడం గమనించింది రమామణి. ఏదన్నా పెడుతుంటే ఇదివరలో నిగ్రహంతో నిలబడేది. ఇప్పుడు అలా కాదు. ఆకు ఊడ్చేస్తూ నాకేస్తూ పిసరంత కూడా మిగల్చడం లేదు.

ఆడ ఎలుగురావడం మానేసింది. అలా రోజులు, వారాలు, పక్షాలు, నెలలుముందుకు దొర్లిపోతున్నాయి. ఒక రోజువచ్చి బాలెంతరాలుగా మాతృత్వం కొట్టొచ్చినట్లున్న ముత్తైదువా మూడు పిల్లల్ని కన్నది గావును దానిని వెంటబెట్టుకుని రఘుపతి గారి వాకిట్లోకి వచ్చింది. ఆ సమయంలో రఘుపతి ఇంట్లో లేడు. రమామణి వాటికి విసుక్కోకుండా తినడానికి ఉన్నవేవో పెట్టింది. ఆబగా ఆవి ఆవురావురుమంటూ పడి పడి తింటూంటే ఆమె మాతృ హృదయం పొంగిపోయింది. తను అప్పట్లో ఎంతగానో ప్రేమించిన పిల్ల ఎలుగు తల్లయ్యాకా తాను ఎక్కువగా తినకుండా బిడ్డలు ఒక దానితో ఒకటి కలబడితింటుంటే ప్రేమగా చూస్తున్నది. పైగా వాటికి ఆహారంఅందేలా చేస్తూంది. దూరంగా చీమల పుట్ట కనిపించింది.వెంటనే అది తన జాతి స్వభావంతో అక్కడి కెళ్ళి వాటిని ఏరి తినేస్తోంది. పిల్లలూ వాటినితినడం ప్రాక్టీసు చేస్తున్నాయి. అదీదానిపిల్లలూ రోజూ విడిచిపెట్టకుండా వాళ్ళ ఆవరణలోనికి రావడం మానలేదు. ఏవో పెట్టినవో, దొరికినవో తినిపోవడంమానలేదు. ఏమీ పెట్టడానికి లేకపోతే ఇంత బియ్యపుజావో, బోడిజావో వాటికి వండిచల్లార్చి మరీ పెట్టేది రమామణి. ఆ ఎలుగు పిల్లల ఆగడాలు ఆ ఇంటి ఆవరణలో రోజురోజుకూ మితిమీరిపోసాగాయి. భార్య మీద గౌరవంతో రఘుపతి చాలా రోజులు నోరు విప్పలేదు. వాటిమీద నోరులేని

> రెండు దేశాల మధ్య యుద్ధం జరుగుతంది. ఒక సైనికుడికి చెయ్యితెగిపోయింది. అతడు బాధగా అరవసాగాడు. అటువైపుగావచ్చిన మేజర్ విషయం ఏమిటని అని కనుక్కొని ఏమోయ్!
>
> అవతల తలలు తెగిన వాళ్ళు ఏడవకుండా పడి ఉన్నారు, చెయ్యి తెగినదానికి ఇంత హంగామా చేస్తావేమి, లే, లేచి యుద్ధం చేయ్ అన్నాడు.

జీవాలని చెయ్యివాటం చేసుకోనూలేదు.

* * *

రఘుపతిగారి డెబ్భై నాలుగో జన్మదిన వేడుకలు చిన్నకొడుకూ, కూతురు, అల్లుడూ, కోడలూ, మనవళ్ళ సమక్షంలో అంగరంగవైభవంగా జరిగింది. వయస్సు క్రమేపీ ఆ దంపతులకు మీదపడుతుండడంచేత ఒక నమ్మకమైన తోటమాలి కావలసి వచ్చాడు. జేమ్స్ అనే పిడుగులాంటి వ్యక్తినితెచ్చుకుని పనిలో పెట్టుకున్నారు. ఇప్పుడు ఆ ఇంటికి పంట పొలాలు దగ్గర్నుంచీ ఇంటి కాపలాదార్లూను. ఒక విధంగా చెప్పాలంటే రఘుపతి పట్ల బాధ్యతగా వ్యవహరించె సేవకుడన్నమాట. డ్రైవింగ్ కూడా చెయ్యొద్దని చిన్న కొడుకు తండ్రికి మరీ మరీ చెప్పి వెళ్ళాడు. పదిహేను రోజుల కొకసారి ఇద్దర్నీ సిటీకెళ్ళి మెడికల్ చెకప్ చేయించుకొమ్మని, అశ్రద్ధ చెయ్యొద్దనీ వారి ఆరోగ్యాల గురించి గురు చేశాడు. ఆ ఇంటి కి రెండు కిలో మీటర్ల దూరంలో ఒక టింబర్ ఎస్టేట్ తయారయ్యింది. చౌదరి అనేఎక్స్ సర్వీస్ మిలటరీ మెన్ కంటికి రెప్పలా కాపాడిదాన్నిపెంచాడు. ఎస్టేట్ మధ్యలో గెస్ట్ హౌస్ పొందికగా కట్టుకున్నాడు. అతనికి భార్య పోయింది. రఘుపతికీ అతనికీ చాలా కాలంగా దోస్తీ! రోజు కొక్కసారైనా ఇద్దరూ ఫోన్లు చేసుకోకుండా ఉండలేరు. ఇద్దరూ కలిసి ఈవెనింగ్ వాక్ కని మెయిన్‌రోడ్డు మీద కనీసం మూడు కిలో మీటర్లన్నానడుస్తుంటారు.

జేమ్స్ బీడీలు ఎక్కువగా కాలుస్తుంటాడు. నల్లగా ఉక్కు ముక్కలాంటి చింతపిక్కల్లాంటి శరీరం. అచ్చం అతగాడికీ దేశవాళీ నల్ల ఎలుగు బంటికీ రంగువిషయంలో తప్ప పళ్ళు, నోరు, ఉదరం కంటిరెప్పల విషయంలో అచ్చుగుద్దినట్లు సరిపోతుంది. ఒక రోజు రఘుపతి ఇంట్లో లేడు. చౌదరి ఎస్టేట్‌కి వెళ్ళి తిరిగి వస్తున్నాడు. అప్పటికే ఎలుగు పిల్ల చిన్నది ఆఖరిది ఎప్పట్నుంచో 'జాగ్రత్తగా శ్రద్ధగా కాపాడుకొస్తున్న మావిడి చెట్లెక్కి పళ్ళన్నిటినీ నాశనం చేస్తూ కొరికి పారేస్తూ దులిపేస్తూ కొమ్మలు విరిచేస్తూ పిచ్చిపట్టినదాన్లా, విచ్చల విడిగా సంచరించసాగింది. రఘుపతి దాని ఆగడాన్ని అల్లంత దూరం నుంచె గమనించాడు... దాని తల్లి, మిగిలిన రెండు పిల్లలూ ఉన్న అలికిడెక్కడా లేదు. తన భార్య రమామణిలోపల వంట ప్రయత్నంలో దేనినీ పట్టించుకునే స్థితిలో లేదు. జేమ్స్ అల్లంత దూరంలో చెరుకు తోటకు దగ్గరుండి నీరు పెడుతున్నాడు. రఘుపతికి వళ్ళు మండిపోతోంది. జరుగుతున్న నష్టం అంచనా వేసి కుపితుడై లోనికొచ్చాడు.

అంతే! చేతికి దొరికిన దుడ్డుకర్ర తీసి గురి చూసి బలంగా దాని మీదికి విసిరాడు. అది ఎలుగు పిల్లకు గట్టిగా తగిలి చెట్టు కొమ్మమీంచి క్రిందికి కుప్పకూలిపోయి కొట్టుకోసాగింది. చావ లేదు. ఆశబ్దం విని రమామణి బైటికొచ్చింది. మెరుపులా ఎలావచ్చిందో దానితల్లి, రమామణి ముచ్చటపడి మాలిమి చేసింది. రఘుపతి మీద పడి గోళ్ళతో తల మీద గాయం చేసింది. వంటి మీద గాయం చేసింది. ఇంకా ఏదో చేయబోతుండగా రమామణిలోనికెళ్ళి గన్ తెచ్చింది. గాలిలోకి ఒక్కసా. కాల్చింది. జెమ్స్‌కి ఆ దృశ్యం కళ్ళబడి పరుగు పరుగున వచ్చి అగ్గి గీసి దూరంగా ఉన్న జొన్నకంప మీదికి విసిరాడు. అది బాగా ఎండి ందేమో వెంటనే అంటుకుని పోయింది. మంటలు లేచాయి. ఆ ఎలుగు పరిగెత్తుకుని వెళ్ళితన పిల్లని లేపి గట్టిగా పట్టుకుని కూడా తీసుకుని వేగంగా అడివిదారిన పోయింది.

చాలా బాధను అనుభవిస్తున్నాడు. హించలేని పరిస్థితిలో రఘుపతి శరీరం నుంచి రక్తం చాలా పోయింది. జేమ్స్ చేతుల మీద యజమానిని లోనికి తీసుకుని వచ్చి పడుకోబెట్టాడు. రమామణిఖంగారుగా చౌదరి గారికి ఫోన్ చేసి భర్త పరిస్థితిని వివరించిమరీ చెప్పింది. వెంటనే కారు తీసుకుని రమ్మని మరీ మరీ చెప్పింది. బ్రతిమాలింది. చౌదరి ధైర్యంగా ఉండమని ఆమెకు ఫోన్లోనే చెప్పాడు. కారు తీసుకుకొచ్చి రఘుపతిని, రమామణిని ఎక్కించుకుని జెమ్స్‌ను దగ్గరికి పిలిచి బాధ్యతగా తోటను కనిపెట్టుకుని ఉండమని చెప్పాడు చౌదరి. రమామణి కూడా వాడితో 'ఇల్లు కనిపెట్టుకుండమని చెప్పింది. ముగ్గురూ కార్లో పట్నం వెళ్ళిపోయారు. మంచి హాస్పత్రిలోరఘుపతిని జేర్పించాడు చౌదరి.

రఘుపతి కోలుకుని మామూలు మనిషయ్యేటప్పటికి మూడు నెలలు పట్టింది. రమామణికి అప్పటికి బోధపడింది నిజం. క్రూరజంతువుని ఎంత ప్రేమించినా స్వంత బిడ్డలా భావించి పెంచినా దాని స్వజాతిగాని, సంతానానికి గాని బాధ కలిగిస్తే అది విశ్వాసం అనేది లేకుండా ఎటాక్ చేసి తీరుతుందని గ్రహించగలిగింది. రఘుపతి, రమామణి దంపతులు తిరిగి అక్కడికి రానేలేదు. చిన్న కొడుకు వారిని నైనిటాన్ తన దగ్గరికి తీసుకు చక్కాపోయాడు. ఎస్టేట్ మంచి రేటుకు అమ్మి సొమ్ము చేసుకున్నారు.

*